ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 91
సంచిక : 207
పేజీలు : 3

శుక్రవారం, ఏప్రిల్ 11, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




# ప్రతి గింజా కొంటాం

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**టీ మీడియా, ఏప్రిల్ 10,కూసుమంచి:**అహర్నిశలు శ్రమించి రైతు పండించిన ప్రతి పంట గింజను వదలకుండా కొంటామని రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామంలో నిర్మించిన ధాన్యం గోదామును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకుండా తమ పంటను గోదాముల్లో నిల్వ ఉంచేందుకు కోట్ల రూపాయల నిధులని నిర్మాణం కు హెచ్చించామన్నారు. మధ్య దళారుల దోపిడికి గురికాకుండా, రైతు శ్రమను రక్షించేందుకు నేరుగా తమ ప్రభుత్వం రాష్ట్రమంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. రైతులు పండించిన వరి ధాన్యం కు మద్దతు ధరతో పాటు , ఎప్పుడూ లేని విధంగా క్వింటా ఒక్కంటికి 500 రూపాయల బోనస్ అదనంగా ఇస్తున్నట్లు చెప్పారు. ధాన్యం అమ్మకం తాలూకు నగదు సొమ్మును వారం రోజుల్లోగా రైతు ఖాతాలో జమ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరా ఒక్కంటికి 12 వేల రూపాయలను పంట సాగు కోసం రైతులకు సకాలంలో అందిస్తున్నట్లు చెప్పారు. వరి ధాన్యాన్ని వేరే ప్రాంతాలకు పంపకుండా ప్రజలకు ఆహార పథకం ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

మిగతా 3లో



# క్యాంటీన్‌లో మిల్లెట్స్ వంటకాలు

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**టీ మీడియా, ఏప్రిల్ 10,భద్రాద్రి కొత్తగూడెం :** కలెక్టర్ అంకిత్. ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలను స్వయంగా పరిశీలించారు.క్యాంటీన్ ద్వారా తయారవుతున్న ఆహార పదార్థాల వివరాలను నిర్వహణ సిబ్బందిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, కార్యాలయాలకు విచ్చేసే ఉద్యోగులు, ప్రజలకు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా సిరిధాన్యాలు (మిల్లెట్స్)తో తయారుచేసిన ఇడ్లీ, దోశ వంటి ఆరోగ్యకరమైన వంటకాలను క్యాంటీన్‌లో అందుబాటులోకి తేవాలని సూచించారు.క్యాంటీన్ నిర్వహణ విధానంపై వివరాలు సేకరించి, ఎన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. క్యాంటీన్‌లో నాణ్యమైన, తాజా ఆహార పదార్థాలనే విక్రయించాలని, శుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని నిర్వాహకులకు ఆదేశించారు.ఈ సందర్భంగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ పర్యటన సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు. మహిళా సంఘాల ద్వారా తయారుచేసిన వివిధ ఆహార పదార్థాలను రుచి చూసి, మహిళల స్వయం ఉపాధి అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంట ధర్నా దేనికోసం..?

- గోవిందుడికి అందరూ బంధువులే?
- వైన్స్ లైసెన్స్‌తో బార్‌ల నిర్వహణపై ఆరోపణలు






**టి మీడియా, ఏప్రిల్ 10, ఖమ్మం బ్యూరో :** మద్యం దుకాణాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ స్థానికులు ధర్నా నిర్వహించారు. "షాప్‌ను తొలగించాల్సిందే, అప్పటి వరకు ఇక్కడి నుంచి కదలము" అంటూ కుర్చీలు వేసుకుని గంటపాటు నిరసన తెలిపారు. ఇళ్ల మధ్యలో, పక్కనే మెడికల్ షాప్, ఎదురుగా యూ-టర్న్ ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

లైసెన్స్ పొందిన మద్యం దుకాణాన్ని మూసివేసి ధర్నా చేపట్టారు. షాప్‌ను ఇక్కడి నుంచి తరలిస్తారని స్థానికులు ఆశించారు. అఖిలపక్షం పేరిట బీజేపీ, బీఆర్‌ఎస్ నేతలు నినాదాలు చేశారు. నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో బీజేపీ కార్యకర్తలు ఒంటరిగా కూడా ఆందోళనలు నిర్వహించారు. పోలీసులు రంగప్రవేశం చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

"గోవిందుడికి అందరూ బంధువులే" అన్నట్టుగా, కొంతమందికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాగ్దానాలతో ప్రజలను సంతృప్తి పరచే ప్రయత్నం జరుగుతోందని విమర్శలు ఉన్నాయి.

**- రాజకీయ ముసుగులో ఆందోళనలు**

చైతన్య గుమ్మంగా పేరుగాంచిన ఖమ్మం నగరంలో, రాజకీయ పార్టీలు ముసుగులో కొందరు నేతలు ధర్నాల పేరుతో స్వార్థ ప్రయోజనాలు పొందుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మద్యం దుకాణాల ఏర్పాటు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల వెనుక భారీగా డబ్బులు చేతులు మారాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**సిండికేట్ నేతదే పైచేయి**

ఏపీ నుంచి వలస వచ్చిన ఒక వ్యక్తి అక్రమ మద్యం వ్యాపారం, ఫైనాన్స్ వ్యాపారాల ద్వారా తక్కువ కాలంలోనే ఆర్థికంగా బలపడినట్లు సమాచారం. అతని పేరుమీద అధికారికంగా ఒక్క మద్యం లైసెన్స్ కూడా లేకపోయినా, ఖమ్మం మరియు వైరా నియోజకవర్గాల్లో మద్యం దుకాణాలు, రేట్లు, బెల్ట్ షాపుల నిర్వహణ అతని ఆధీనంలోనే ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

అతను "మార్ట్" పేరుతో మద్యం సూపర్ మార్కెట్లు నడుపుతూ, పక్కనే రిటైల్ కౌంటర్, వెనుక భాగంలో బార్ తరహా సిట్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. చాలా చోట్ల తాత్కాలిక షెడ్లలో వ్యాపారం సాగుతున్నప్పటికీ, లైసెన్స్‌లలో మాత్రం భవనంగా చూపుతున్నారని చెబుతున్నారు.

**లైసెన్స్‌లలో నకిలీ వివరాలు**

సిండికేట్ పరిధిలోని కొన్ని మద్యం దుకాణాల లైసెన్స్‌లలో చూపిన ఇంటి నంబర్లు మున్సిపల్ రికార్డుల్లో లేవని సమాచారం. ఇల్లందు రోడ్‌లో స్టేడియం గేట్ ఎదురుగా, శ్రీచైతన్య విద్యాసంస్థ వెనుక "మార్ట్" పేరుతో నడుస్తున్న షాప్‌కు చూపిన అడ్రస్ జమ్మిబండ ప్రాంతానికి చెందినదిగా తెలుస్తోంది. అక్కడ అసలు ఖాళీ స్థలం మాత్రమే ఉంది.

బైపాస్ రోడ్డులో చౌదరి హోటల్ సమీపంలో ఉన్న లిక్కర్ మార్ట్ వద్ద సుమారు 2000 గజాల్లో షెడ్ ఏర్పాటు చేశారు. లైసెన్స్ ప్రకారం అంత స్థలం లేకపోయినా, శాశ్వత నిర్మాణంగా తప్పుడు వివరాలు నమోదు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్కడ భారీ నిర్మాణం చేసి, ఏసీలు కూడా ఏర్పాటు చేశారు.

తెలంగాణ ఎక్సైజ్ పాలసీ ప్రకారం వైన్స్ షాపులకు ఏసీ అనుమతి లేదు. బార్‌లకు మాత్రమే అనుమతి ఉంటుంది. అయినప్పటికీ ఇక్కడ విద్యుత్ దుర్వినియోగం జరుగుతోందని ఆరోపిస్తున్నారు.

**రోడ్లపై పార్కింగ్ సమస్య**

సంబానినగర్ బోర్డు వద్ద శభరీ వైన్ షాప్ వద్ద సిట్టింగ్ ఏర్పాటు చేశారు. వాహనాలను రోడ్డుపైనే పార్క్ చేయడం, ఎదురుగా యూ-టర్న్ ఉండటం, పక్కనే జాతీయ రహదారి లింక్ రోడ్ ఉండటం వల్ల

మిగతా 3లో

# ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కొనసాగించాలి

- **13 న టీజీఈజేఏసీ అధ్వర్యములో 'అభ్యర్థన సదస్సు**
- **టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు**

**టీ మీడియా, ఏప్రిల్ 10 ,భద్రాచలం:** దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం పుణ్యక్షేత్రం , దాని పరి పరిసర ప్రాంతాల అభివృద్ధిని కాంక్షిస్తూ, గతంలో ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన లిఐదు గ్రామ పంచాయతీలను (పురుషోత్తపట్నం, గుండాల పిచ్చికలపాడు, ఎటపాక, కన్నాయిగూడెం మరియు పిచ్చికలపాడు)లి తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావన్నారు. టీజీఈ జేఏసీ కోరుతున్నది.ఈ నేపథ్యంలో, ఈ నెల 13వ తేదీ, సోమవారంభద్రాచలంలోని పాత ఆర్ అండ్ బి ) బిల్డింగ్ మైదానంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భారీ లిలి"అభ్యర్థన సదస్సు" అన్ని ఉద్యోగ సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులచే నిర్వహించబడుతుంది. ప్రస్తుతం ఈ ఐదు పంచాయతీల ప్రజలు వైద్య, రెవెన్యూ మరియు ఇతర ప్రభుత్వ సేవల కోసం వందలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోంది. భద్రాచలం పట్టణానికి ఆనుకుని ఉన్న ఈ గ్రామాలు విలీనమైతేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు, ఈ సదస్సుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మంత్రులు (తుమ్మల నాగేశ్వరరావు గారు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, భట్టి విక్రమార్క గారు), ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నారని, ఉద్యమంలో జర్నలిస్టులు, ఉద్యోగులు ఏ విధంగా పోరాడారో, అదే స్ఫూర్తితో ఈ విలీనం కోసం కూడా పోరాడాలని ఇది కేవలం రాజకీయ అంశం కాదు, భద్రాద్రి రామయ్య భూములను కాపాడుకోవడం , స్థానిక ప్రజల సౌకర్యం కోసం చేస్తున్న సామాజిక బాధ్యత అని, కేంద్ర ప్రభుత్వం మరియు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సానుకూలంగా స్పందించి, శాస్త్రీయంగా ఈ ఐదు పంచాయతీలను తెలంగాణలో



కలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు .ఈ అభ్యర్థన సదస్సును విజయవంతం చేయవలసిందిగా అఖిల పక్ష నాయకులను, విద్యార్థి, ఉద్యోగ, ప్రజా సంఘాలను మరియు జర్నలిస్టు మిత్రులను ఉమ్మడి ఖమ్మం జిల్లా టీజీఈజేఏసీ సాదరంగా ఆహ్వానిస్తోందని తెలియజేశారు అనంతరం ఈ కార్యక్రమంలో భద్రాద్రి పునరేగీకరణ విస్తృతస్థాయి అఖిలపక్ష సమావేశ

మిగతా 3లో



## వైద్య భారానికి సహాయ ఊరట.

**టీ మీడియా, ఏప్రిల్ 10,కూసుమంచి:**అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందులు పడి పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలోని 191 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద 58 లక్షల 58 వేల రూపాయల చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవడమే తమ లక్ష్యమని, అందుకు తాము నిత్యం సిద్ధంగానే ఉన్నామని మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో కూసుమంచి తహసిల్దార్ సైదులు, ఎం పి ఓ రాజారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణకుమారి ,జూకూరు గోపాలరావు, బొల్లి కొండ శ్రీనివాసరావు సురేష్, రామసహాయం వెంకటరెడ్డి, గుండా దామోదర్ రెడ్డి తదితర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## విజయ ఇంజినీరింగ్‌లో అవిష్కార్ 2026 వేడుక ప్రారంభం

**టీ మీడియా, ఏప్రిల్ 10 ,కొణిజర్ల :**విజయ ఇంజినీరింగ్ కళాశాలలో "అవిష్కార్ 2026" రెండు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకతను పెంపొందించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగకరమని పేర్కొన్నారు. కృషి, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.కళాశాల చైర్మన్ పరుపల్లి ఉషాకిరణ్ కుమార్ , వైస్ చైర్‌పర్సన్ పరుపల్లి విజయలక్ష్మి విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ప్రిన్సిపాల్ వి. చిన్నయ్య ఈ కార్యక్రమం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.మొదటి రోజు నిర్వహించిన వివిధ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు తెలిపారు. విజేతలకు ఏప్రిల్ 11న బహుమతులు అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేసవిలో గ్రామానికి నీటి భరోసా

### ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యం

### భాగ్యనగర్ తండా సర్పంచ్ హీరాలాల్

**టీ మీడియా,ఏప్రిల్10, సింగరేణి (కారేపల్లి):** వేసవి కాలంలో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని భాగ్యనగర్ తండా సర్పంచ్ హీరాలాల్ తెలిపారు.ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా పాలకవర్గం, పంచాయతీ సిబ్బంది, మల్టీపర్పస్ కార్మికుల సహకారంతో గ్రామంలో హ్యాండ్‌బోర్లు, పైప్‌లైన్‌ల మరమ్మతు పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ కార్మికులు నిరంతరం కష్టపడి పనిచేస్తున్నారని, వారి సేవలు గ్రామానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని సర్పంచ్ కొనియాడారు.ప్రజలకు ఎలాంటి నీటి సమస్యలు లేకుండా చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ మరమ్మతు పనుల్లో వార్డ్ సభ్యుడు వాంకుడోత్ గాంధీ,మల్టీపర్పస్ కార్మికులు నంద, హేంచంద్, రాందాస్, రమేష్, మెకానిక్ వెంకట్రాం, గ్రామస్తులు లక్ష్మణ్, జేత్రం, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి



### - మున్సిపల్ కమిషనర్ కు వినతి

**టి మీడియా..,ఏప్రిల్ 10, ఖమ్మం రూరల్ :**ఏదులాపురం మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు 750 రూపాయల పోస్టల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ను మున్సిపాలిటీ నుండే కట్టించాలని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ కు వినతి పత్రాన్ని ఏఐటిసి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎదులాపురం మున్సిపాలిటీలో ఇటీవల కృష్ణ అనే ఎలక్ట్రిషన్ స్తంభం మీద నుండి ప్రమాదవశాస్తూ కిందపడినాడని , అతనికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందలేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఇన్సూరెన్స్ ఉంటే వారికి ఉపయోగపడుతుందని అందువల్ల మున్సిపాలిటీని వీరికి నేరుగా యాక్సిడెంట్లు ఇన్సూరెన్స్ ను చేయించాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ అమలవుతున్న పెద్దపెద్ద ప్రమాదాలు జరిగినప్పుడే ఈఎస్ఐ హాస్పటల్లో వైద్యం అందుతుందని , చిన్న ప్రమాదాలు జరిగినప్పుడు ఈఎస్ఐ కు బిల్స్ రియంబర్స్మెంట్ కొరకు దరఖాస్తు చేసుకుంటే రావటం లేదన్నారు. కనుక ఈ విషయంపై స్పందించి కార్మికులకు మున్సిపాలిటీ నుండే ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా పని ప్రదేశాలలో కార్మికులు ఇబ్బంది పడకుండా , చలివేంద్రాలు మజ్జిగ ప్యాకెట్లను ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కమీషనర్ నీ వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్‌లి ( ఏఐటీయూసీ) జిల్లా ఉపాధ్యక్షులు అనుముల నరేందర్ రెడ్డి, విజయ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

# హామీలు మాత్రమే..అమలు శూన్యం



### మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై అధికారుల నిర్లక్ష్యం

### దళారీల దోపిడీకి రైతులను వదిలేసిన ప్రభుత్వం

**టీ మీడియా, ఏప్రిల్ 10,సింగరేణి(కారేపల్లి):**మొక్కజొన్న రైతుల సమస్యలపై ప్రభుత్వం,అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మండిపడ్డారు.శనివారం విలేకరులతో మాట్లాడుతూ కారేపల్లి మండలంలో పత్తి, మిర్చి పంటలు దెబ్బతినడంతో ఈసారి పెద్దఎత్తున రైతులు మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు.అయితే పంట చేతికి వచ్చిన సమయంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగులుస్తోందన్నారు.కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు దళారీలకు తక్కువ ధరకే పంట అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కో ఆపరేటివ్ సొసైటీలు, తెలుగు డ్వాక్రా మహిళా సమాఖ్యల ద్వారా వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని గత నెల 25న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి మెమోరాండం సమర్పించినప్పటికీ, అధికారులు హామీ ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.గత సోమవారం మండల ప్రజావాణి గ్రీవెన్స్‌లో కూడా అర్జీ ఇచ్చినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇది రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.ఇకనైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను దళారీల దోపిడీ నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు.



# అప్పాయిగూడెంలో పోషణ పక్షం కార్యక్రమం

**టీ మీడియా,ఏప్రిల్10,సింగరేణి(కారేపల్లి):**99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల ఆరోగ్యం, విద్యా అభివృద్ధి, పోషణపై తల్లిదండ్రులకు,గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రత్యేకంగా పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచడం వల్ల వారి మానసిక, శారీరక అభివృద్ధి మెరుగు పడుతుందని వివరించారు.చిన్న వయసులోనే అక్షరాభ్యాసం అలవాటు చేయడం ద్వారా పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు. అలాగే చిన్నారులకు సమతుల ఆహారం అందించడం, పోషకాహారం ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన అలవాట్లపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్, ఉప సర్పంచ్ ఎట్టి సంధ్య రాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్ జి. రాధమ్మ, అంగన్వాడీ టీచర్ బత్తుల రోజామణి, పిల్లల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమం ద్వారా చిన్నారుల సమగ్ర అభివృద్ధికి గ్రామస్థాయిలో అవగాహన పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.





## తల్లి-శిశు ఆరోగ్యంపై దృష్టి

**టీ మీడియా, ఏప్రిల్ 10, కొణిజర్ల :**పరిధిలోని పెద్దగోపతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ వెలనాటి సునీత తల్లులు, పిల్లలు సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు.వార్డ్ సభ్యుడు ఏపూరి సందీప్ గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారం వినియోగించుకోవాలని తెలిపారు. ఏసీడీపీఓ సి.హెచ్. రోజా రాణి పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ఇంటి వద్ద కూడా పోషకాహారం అందించాలని, రోగనిరోధక శక్తి పెంపుపై దృష్టి పెట్టాలని సూచించారు.పంచాయతీ కార్యదర్శి రవీంద్రబాబు బాలామృతం పోషక విలువలను వివరించి, పిల్లలు ప్రతిరోజూ గుడ్డు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ డి. రాజ్యలక్ష్మి , అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈత సరదా ప్రాణం తీసింది

**టీ మీడియా, ఏప్రిల్ 10 ,ఖమ్మం రూరల్:** మండలం ఏదులపురం గ్రామంలో శుక్రవారం విషాదం చోటు చేసుకుంది పుట్టబంతి నాగయ్య చిన్న కుమారుడు ఐన పుట్టబంతి రామకృష్ణ ఏదులపురం ప్రాథమిక పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్నాడు శుక్రవారం తన స్నేహితుడు బర్త్డే పార్టీ ఉండగా సరదాగా స్నేహితులతో కలిసి ముద్దుల పల్లి సాగర్ కాలవకి ఈతకి వెళ్ళినారు కాలవలో ఈత కొడుతున్న తరుణంలో పుట్టబంతి రామక్రిష్ణ లోతైన ప్రాంతానికి వెళ్ళడం తో ఒక్కసారిగా మునిగి ఊపిరి ఆడక ప్రాణాలు కోల్పోయినాడు తనతో పాటు వచ్చిన తన స్నేహితులకు ఎవరికి కూడా సరిగ్గా ఈత రాక పోవడం తో రామకృష్ణ ని కాపాడలేకపోయారు కొద్ది నిమిషాల్లోనే రామకృష్ణ మునిగిపోయి గల్లంతయ్యాడు.



## ఆరేకోడు లో పరిశుద్యం పడకేసింది

**టి మీడియా , ,ఏప్రిల్ 10, ,ఖమ్మం రూరల్:**ఖమ్మం రూరల్ మండలం లోనీ ఆరేకోడు గ్రామం లో పరిశుద్యం ఆస్తవేస్తాం గా మారింది అని ప్రజలు ఆరోపిస్తున్నారు,అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన 99 ప్రణాళిక తూతూ మంత్రంగా సాగుతుంది అని విమర్శిస్తున్నారు ప్రణాళిక లో భాగంగా కేవలం ప్రధాన రహదారులు మాత్రమే పరిశుభ్రత చర్యలు చేపడుతున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి, అంతర్గత విధులు నిర్లక్ష్యం కి అద్దంల కనిపిస్తున్నవి ప్రజలు వ్యక్తపరుస్తున్నారు అంతేకాకుంట మురుగు కాలువలో నీరు నిల్వ ఉండి తీవ్ర దుర్వాసన వెదజల్లుతుంది అని మరియు దోమల వ్యాప్తి పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతారని వాపోతున్నారు, ఈ సమస్య ఒక్క ఆరేకోడు గ్రామం ప్రజలనే కాకుండా ఆరేకోడు గ్రామం నుండి ఖమ్మం ఇతర ప్రాంతాలకు ప్రయాణించే వారికి కూడా ప్రమాదక చర్య గా ఏర్పడింది అని ఈ సమస్య గురించి పలుమార్లు సంబధిత అధికారులకు చెప్పిన పరిష్కారం చూపలేదని, ఈ సమస్య కి ఎప్పుడు పరిష్కారం దొరుకుతుంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## రజబ్ ఆలీ సేవలు చిరస్మరణీయం.

**టీ మీడియా ,ఏప్రిల్ 10, కొణిజర్ల :**కొణిజర్ల మండల కేంద్రంలో మహమ్మద్ రజబ్ ఆలీ 30వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ యర్రా బాబు, దొండపాటి రమేష్, మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు తదితరులు రజబ్ ఆలీని ప్రజా బాంధవుడిగా కొనియాడారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన నిరాడంబర జీవితం గడిపారని, పేదల కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా గుర్తుంచుకోవాలని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో చురుగ్గా పాల్గొని, బంజారా తండాల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసిన నాయకుడని పేర్కొన్నారు. భూమిలేని పేదలకు భూములు దక్కేలా పోరాడి, పోడు భూముల విషయంలో వారికి అండగా నిలిచారని వివరించారు.ఇలాంటి నాయకులను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాపగంటి సుదర్శన్, స్వర్ణ రమేష్, మణిగ కోటేశ్వరరావు, అచ్చెన్న శ్రీనివాసరావు, కట్ల సత్యం, కంపసాటి వెంకన్న, వెంపటి పరుశురాములు, యాసా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# బకాయిలు చెల్లించండి

**టి మీడియా , ,ఏప్రిల్ 10, , కొత్తగూడెం**

గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్‌లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలని, రూ.33కోట్ల బడ్జెట్ విడుదలచేసి బకాయి వేతనాలు చెల్లించాలని, రూ.26వేల కనీసవేతనంతో టైం స్కేల్ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు), జేఏసీ ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖా మంత్రి సీతక్కకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జెఎసి జిల్లా కన్వీనర్, సీఐటియూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్లకు టైం స్కేల్ అమలు చేయాలని కోరారు. ఒక్కొక్క జిల్లాలో మూడు నుండి 12 నెలల వేతనాలు బకాయిలు ఉన్నాయని ఈ బకాయి వేతనాలు చెల్లించాలని కోరారు. రంగారెడ్డి, నల్గొండ, నాగర్ కర్నూల్ జిల్లాలలో వేతనాలకు బడ్జెట్ ఉన్నప్పటికీ ట్రెజరీ అధికారులు బిల్లులను తిరస్కరిస్తున్నారని దీనివల్ల కార్మికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే ట్రెజరీ అధికారులతో మాట్లాడి బిల్లులను ఆమోదింపజేయాలని మంత్రిని సిఐటియు జేఏసీ కోరింది. 45 రోజుల సమ్మె సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తగ్గించి వేసిన జీతాల ఏరియర్స్‌ను చెల్లించాలని, వేసవి సెలవులకు, సంక్రాంతి, దసరా సెలవులకు పూర్తి జీతం చెల్లించాలని అధికారులను కోరారు. ఈ సమస్యలపై స్పందించిన మంత్రి సీతక్క సమస్య పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రూ.33 కోట్లు అదనపు బడ్జెట్ కోసం ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపామని ఏప్రిల్ మొదటి వారంలో బడ్జెట్ వస్తుందని బకాయి వేతనాలు మొత్తం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. టైం స్కేలు ఇతర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తామని కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో డైలీ వర్కర్స్ యూనియన్ నాయకులు సేవియా పాల్గొన్నారు.

**గిరిజన సంక్షేమ శాఖ ఔట్సోర్సింగ్ వర్కర్లకు రూ.15,600ల వేతనం చెల్లించాలి**

గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్లకు రూ.15,600ల జీవో 60 ప్రకారం వేతనం చెల్లించాలని సిఐటియు గిరిజన సంక్షేమ శాఖ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎటునాగారం ఐటీడీఏ పరిధిలో రూ.15600లు ఇస్తుండగా భద్రాచలం ఐపిడిఏ పరిధిలో రూ.10780లు మాత్రమే ఇస్తున్నారని, ఇది చాలా అన్యాయమని ఈ సమస్యను పరిష్కారం చేయాలని మంత్రి తీసుకొని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి తీసుకెళ్లారు. మంత్రిని కలిసిన వారిలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా సహాయ కార్యదర్శి కె.సత్య తదితరులు పాల్గొన్నారు.

## క్యాంటీన్‌లో మిల్లెట్స్ వంటకాలు

లోపభూయిష్టంగా ఉన్న ధరణితో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని , ధరణిని బంగాళాఖాతము లో వేసి, దాని స్థానంలో రైతు భూ రక్షణ, హితువు కోరు భూభారతిని తీసుకొచ్చినట్లు మంత్రి సగర్వంగా చెప్పారు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 3 లక్షల 80 వేల మంది రైతులకు భూభారతి ద్వారా పాసు పుస్తకాలు అందించినట్లు పేర్కొంటూ, మిగతా రైతులకు త్వరలో పాసుపుస్తకాలు నపారదర్శకతతో అందిస్తామని చెప్పారు. కొంతమంది వారికి అంటిన బురదను అధికార పార్టీకి , నాయకులకు అంటించి ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసిన పేదవారి సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యపాలన అందిస్తూ, ప్రజలకు నిత్యం అండగా నిలుస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు.

# గంట ధర్నా దేనికోసం..?

ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

సాయంత్రం తర్వాత మహిళలు, పిల్లలు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలను క్రమబద్ధంగా పార్క్ చేయించేందుకు షాప్ నిర్వాహకులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. సమీపంలోని ఊర్వశి బార్ ఉదయం 6 గంటలకే ప్రారంభమై తెల్లవారుజాము వరకు కొనసాగుతుందని సమాచారం.

రాత్రి 12 తర్వాత వాహనాలపై కూర్చొని మద్యం సేవించడం సాధారణంగా మారింది. ముస్తాఫానగర్, సంబానినగర్ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ప్రైవేట్ సైన్యం ఆరోపణలు**

గోవిందకు మద్దతుగా "కృష్ణుడు" అనే వ్యక్తి నాయకత్వంలో ఒక ప్రైవేట్ బృందం పనిచేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. వారి డ్యూటీలు, చెల్లింపులు అన్నీ అతని ద్వారా జరుగుతున్నాయని సమాచారం.

ఎవరైనా వ్యతిరేకిస్తే ఒత్తిడి, బెదిరింపులు వంటి చర్యలు తీసుకుంటారని స్థానికులు చెబుతున్నారు. అవసరమైతే అధికారిక సహకారంతో కూడా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

## ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కొనసాగించాలి

పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టీజీఈజెఏసి ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, టీజీవో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య,హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీరాస్వామి, టీపీటీఫ్ కార్యదర్శి వెంగలరావు,యుటిఎఫ్ అధ్యక్షులు రంజాన్ , టిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు శేఖర్, ఫోర్త్ క్లాస్ అసోసియేషన్ బాధ్యులు బిక్కు, వెంకటరమణ, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ విజయకుమార్, మున్సిపల్ అసోసియేషన్ సుధాకర్ బుర్రి వెంకటేశ్వర్లు, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీరస్వామి, హెచ్ డబ్ల్యు ఎస్ అధ్యక్షులు రుక్మారావు, జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ కొప్పిశెట్టి సురేష్, పెన్షనర్స్ అసోసియేషన్ వేణు, ఔట్సోర్సింగ్ అసోసియేషన్ బుర్రి వినోద్ కుమార్, మార్కెటింగ్ అసోసియేషన్ ఆంజనేయులు, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అస్లాం, సయ్యద్ జిలాని, టీజీవో నాయకులు సూరంపల్లి రాంబాబు, తాజుద్దీన్, గోపాలకృష్ణ కృష్ణార్జున తిరుపతిరావు, టీఎన్జీఓస్ మహిళా విభాగం చైర్ పర్సన్ మృదుల, నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, ఎర్రమళ్ళ శ్రీనివాసరావు,కోణార్, విక్కిర్యాల శ్రీనివాస్, జెడ్ ఎస్ జైపాల్ మల్లోజు వెంకన్న , పొట్ట పెంజర రామయ్య, కెవి రమణ రవికుమార్ తాళ్లూరు చంద్రశేఖర్, గుడిపూడి శ్రీనివాస్, ఎంవీ వీరయ్య, దుర్గాప్రసాద్, రమణ యాదవ్, ఎర్రమల శ్రీనివాస్ చంద్రశేఖర్ గౌడ్, గజ్జల మృదుల ఎర్ర రమేష్, అజ్మత్ బెగ్, గఫూర్, లింగం సురేష్ , టీజీవో, టీఎన్జీవో, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్స్, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్, ఉద్యోగులు సకల ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.